క్లుప్తంగా

బల్దియాలో కొనసాగుతున్న కూల్చివేతలు



కూల్చివేస్తున్న బల్దియా సిబ్బంది

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ ఎదుట ఉన్న దుకాణాలను శుక్రవారం నగరపాలక సంస్థలోని టౌన్‌ప్లానింగ్ విభాగం సిబ్బంది జేసీబీ వాహనంతో కూల్చివేశారు. రోడ్ల విస్తరణతోపాటు పలు వాణిజ్య భవనాల నిర్మాణాల కోసం ఇటీవల వరుసగా రోడ్లను ఆక్రమించుకున్న నిర్మాణాలతో పాటు సింగరేణి సంస్థలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. తాజాగా స్థానిక రాజేశ్ థియేటర్ ఎదుట ఉన్న దుకాణాలను కూల్చివేశారు.

వరిసాగుపై క్షేత్ర పరిశీలన

రామగుండం: ఇటీవల కురిసిన వర్షాలతో వరి పంట ఎదుగుదల నిలిచిపోగా, పంటకు తెగుళ్లు, పురుగులు ఆశించినట్లు గుర్తించామని అంతర్గాం మండల వ్యవసాయాధికారి కల్వల సతీశ్ అన్నారు. శుక్రవారం అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి పంట సాగుపై క్షేత్ర పరిశీలన చేశారు. పలు లోపాలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. వీటిని అధిగవించినప్పుడే రైతులు నాణ్యమైన దిగుబడి పొందే అవకాశం ఉంటుందన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న నాయకుడు భూపాల్

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వాసుపత్రుల్లో తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు భూపాల్ కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డిలో నవంబర్ 9న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రావుతో పాటు సీపెల్లి రవీందర్, సురేశ్, సమ్మయ్య, మనోజ్, చంద్రయ్య, మమత, కరుణ, వనిత, స్రవంతి, సౌజన్య, సౌమ్య, రజిత, వనజ, తేజస్వి, మౌనిక ఉన్నారు.

సీఐటీయూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమక్షంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్.బిక్షపతి పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 14, 15వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజిల్‌లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయడానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, లక్ష్మయ్య, రాజు, రాణి, లక్ష్మణ్, దేవమ్మ, లక్ష్మి ఉన్నారు.

కొత్తపల్లిలో బాలికా దినోత్సవం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం కొత్తపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం బాలికా దినోత్సవం నిర్వహించారు. బాలికల హక్కులపై హెచ్‌ఎం మాధురి, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఓదెల: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సుల్తానాబాద్ కోర్టు జడ్జి డి.గణేశ్ అన్నారు. మండలంలోని పొత్కపల్లి హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ పోక్సోకేసుల గురించి, కొత్త చట్టాల అమలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు తీరని అన్యాయం

పెద్దపల్లిరూరల్: రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం కోఆర్డినేటర్ ఆకుల వివేక్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు 14న రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. నాయకులు నోమూరి శ్రీధర్‌రావు, రాజేందర్, ధనుంజయ, సంజీవ్, రవికిరణ్ ఉన్నారు.

రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు

- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్

గోదావరిఖని: వ్యాపార ప్రాంతమైన లక్ష్మీనగర్‌లో రోడ్లపై వాహనాలు నిలిపి, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం ఏసీపీ శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక గాంధీ చౌరస్తా నుంచి రీగల్ షూమార్ట్, లక్ష్మీనగర్ ఏరియాలో శుక్రవారం పర్యటించి ట్రాఫిక్ తీరును పరిశీలించారు. రోడ్డు వెంట ఉన్న అన్ని షాపులు తిరుగుతూ షాపు యాజమానులకు వాహనాల నియంత్రణపై పలు సూచనలు చేశారు. రోడ్డు డివైడర్ మధ్యలో, రోడ్డుపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవన్నారు. దుకాణ యజమానులు తప్పనిసరిగా నోపార్కింగ్ బోర్డ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వారి షాపుల ఎదుట బైక్‌లు నిలిపితే వాహనదారులతో పాటు షాపుల యజమానులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. షాపుఓనర్లు, వినియోగదారులు, అందులో పనిచేసే వారు రోడ్డుపై వాహనాలు పెట్టొద్దని సూచించారు. ఫొటోలు, హోర్డింగ్, బోర్డులను షాప్ బయట పెట్టొద్దన్నారు. షాపు యజమానులు, వర్కర్లు షాపునకు ఎదురుగా తమబైక్‌లు పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలతో పాటు కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల సహకారంతో ప్రత్యేక మార్కింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో బైక్ పార్కింగ్ కోసం మున్సిపల్ కాంప్లెక్స్‌లో సౌకర్యం కల్పిస్తామన్నారు. ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్‌ఐ హరిశేఖర్ పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిరసన



కమాన్‌పూర్: రాస్తారోకో చేస్తున్న బీసీ నాయకులు



ఎలిగేడు: నిరసన తెలుపుతున్న నాయకులు

కమాన్‌పూర్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారి కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడారు. తోట రాజ్‌కుమార్, తాటికొండ శంకర్, చిందం తిరుపతి, ఆకుల గట్టయ్య, అనిల్‌గౌడ్, సాయికుమార్, శంకర్‌గౌడ్, రాసకొండ రవి, రామూర్తి, ఠాగూర్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన..

బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, కొయ్యడ సతీశ్, మట్ట శంకర్, దండె లక్ష్మీనారాయణ, జంగపెల్లి అజయ్, అరుణ్‌కుమార్, విశ్వతేజ, సదానందం పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనానికి విఫలయత్నం

గోదావరిఖని: బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్వంద్వ నీతిని వ్యతిరేకిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని అడ్డుకోవడంతో కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ల మహేశ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బీజేపీ ఆధ్వర్యంలో నిరసన

ఎలిగేడు: మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా నాయకులు కొత్తిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మండల నాయకులు అడ్డగుంట తిరుపతి, మల్లారపు అంజయ్య, ఇల్లందుల పర్శరాములు, బోగె కిరణ్, చిట్టివేణి రాజకుమార్, ఎల్క శంకర్, కోడూరి శ్రీనివాస్, ఊర జగన్నాథ్ రావు, గడ్డం సతీశ్‌రెడ్డి, బద్దం మల్లారెడ్డి, అసంపల్లి రవి, మడ్లపల్లి నారాయణ, కోట కనుకయ్య, రంగు మణికంఠ, మాడవు రాకేశ్, రేచవేని రమేశ్, పూరెళ్ల శరత్‌గౌడ్, రవీందర్ పాల్గొన్నారు.

జూలపల్లి మండల కేంద్రంలో..

జూలపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్థానికంగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు అమరగాని ప్రదీప్‌కుమార్, సంపత్, వెంకటేశ్, మల్లేశం, అంజియాదవ్, రాంమూర్తి, సురేశ్ ఉన్నారు.

ముత్తారంలో ధర్నా

ముత్తారం: రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు శుక్రవారం ముత్తారంలో ధర్నా చేపట్టారు. జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య, మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులు గుజ్జ గోపాల్‌రావు, ఐద రమేశ్, శ్రీనివాస్, కంచం రమేశ్, పరికిపండ్ల మొగిలి, పెద్ద రాజగట్టు, రత్నం సమ్మయ్య, జంగ మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ కపట నాటకం

పాలకుర్తి: బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్‌ను కేటాయిస్తూ జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ కపట నాటకం బయటపడిందని బీఆర్‌ఎస్ మండల నాయకులు అన్నారు. మండలంలోని జీడీనగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం మూలంగా గ్రామాల్లో గందరగోళ వాతావరణం నెలకొందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు బండారి కిరణ్‌కుమార్, తాటిపాముల లక్ష్మణ్, ముత్యాల కనుకయ్య, చందుపట్ల మధుకుమార్, విజేందర్, వెంకటేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జీడీకే–1వ గనిలో బోనాల పండుగ నిర్వహించాలి

గోదావరిఖని: జీడీకే–1వ గనిలో బోనాల పండుగ నిర్వహించాలని కోరుతూ ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌ను శుక్రవారం ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు కలిశారు. జీఎం సానుకూలంగా స్పందించి డిసెంబర్ 19న బోనాల పండుగ నిర్వహించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. జీఎంకు అసోసియేషన్ బాధ్యులు లింగమూర్తి, రాంచందర్, జనగామ స్వప్న కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఓటూ జీఎం చంద్రశేఖర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కార్మికులకు రక్షణ చర్యలు కరువు

గోదావరిఖని: పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆర్జీ–2 ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు జీగురు రవీందర్ ఆరోపించారు. ఓసీపీ–3 సీహెచ్‌పీని శుక్రవారం సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించారు. అధికారులు స్పందించి వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాయకులు సాంబశివరావు, అల్లి రమేశ్, రాజశేఖర్, గాజుల శ్రీనివాస్, తోట తిరుపతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

కోల్‌సిటీ: ట్రేడ్‌లైసెన్స్ లేకుండా సీజనల్ వ్యాపార విక్రయాలు చేపడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ తెలిపారు. తాత్కాలిక కాల వ్యవధికి నిర్వహించే వ్యాపారాలు, టపాకాయల అమ్మకాలు, ఉన్ని దుస్తుల విక్రయాలకు కూడా ఆన్‌లైన్‌లో తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో మున్సిపల్ వెబ్‌సైట్ https://emunicipal.telangana.gov.in సందర్శించి దుకాణం వివరాలు, కొలతలు నమోదు చేసి ఫొటో అప్‌లోడ్ చేసిన తర్వాత, జనరేట్ అయిన బిల్లు చెల్లిస్తే తాత్కాలిక ట్రేడ్‌లైసెన్స్ జారీ అవుతుందని వివరించారు. ట్రేడ్‌లైసెన్స్ జారీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతున్నందున, సీజనల్ వ్యాపారాలు చేసే వారు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు ప్రారంభం



బస్సును ప్రారంభిస్తున్న అసిస్టెంట్ మేనేజర్

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని నుంచి మేడారానికి ప్రత్యేక యాత్ర సూపర్ లగ్జరీ బస్సును స్థానిక బస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 5గంటలకు అసిస్టెంట్ ఆర్టీసీ డిపో మేనేజర్ గీతాకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. యాత్రికుల కోసం ప్రత్యేక రౌండ్ ట్రిప్ బస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 30మందితో బృందంగా ఏర్పడితే కోరుకున్న ప్రదేశాలకు బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. యాత్ర ప్యాకేజీ వివరాలకు 70135 04982, 73828 47596 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కాలినడకన శబరిమలకు

ఎలిగేడు: శబరి యాత్రకు కాలినడకన బయలుదేరిన మండల కేంద్రానికి అయ్యప్ప మాలధారుడు బుర్ర అజయ్‌గౌడ్ శుక్రవారం రాత్రి స్థానిక కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శబరిమలకు కాలినడకన బయలుదేరి వెళ్లాడు. 40రోజుల్లో శబరిమల అయ్యప్ప సన్నిధికి చేరుకోనున్నట్లు పేర్కొన్నాడు.

సంక్షిప్త వార్తలు

• ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ఓదెల: మండలంలో ఉపాధి పథకం కింద రూ.5కోట్లతో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీ చేయనున్నట్లు ఎంపీడీవో జీ.తిరుపతి శుక్రవారం తెలిపారు. మండలంలో 22 గ్రామాల్లో చేసిన ఉపాధి పనులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి సామాజిక సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

• యాంటీ డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కమిషనర్ వెంకటేశ్, మేనేజర్ లింగయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఏఈ సతీశ్, టీపీవో వినయ్, కిరణ్, సుచరిత, శ్యామల ఉన్నారు.

• యువకుడిపై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన గాండ్ల అజయ్‌పై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గుండారంలో ఇటీవల భవానీ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించారు. బుధవారం యూత్ సభ్యులు గుండారం రిజర్వాయర్ సమీపంలో తిరువారం కార్యక్రమం నిర్వహించారు. మద్యం మత్తులో అజయ్‌పై అదే గ్రామానికి చెందిన గరిగంటి విష్ణు, కొలిపాక లిఖిత్, రాసకొండ మారుతి దాడి చేసి గాయపర్చగా అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. తన కుమారుడిపై దాడి చేశారని అజయ్ తండ్రి గాండ్ల మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

• గోడను ఢీకొన్న బొలెరో..

జూలపల్లి: పెద్దాపూర్ నుంచి భూపాలపట్నం వైపు వెళ్తున్న క్రమంలో బొలెరో వాహనం డ్రైనేజీ దాటి గోడను బలంగా ఢీకొనడంతో గోడ కూలిపోయింది. దీంతో బొలెరో వాహనం ఇంజిన్ పైభాగం ధ్వంసమైంది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. బొలెరో జీపు రామగుండం రీజియన్–2 ఓపెన్‌కాస్ట్–3కి చెందినదని సమాచారం.

• మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

మంథని: మంథని నాయీబ్రాహ్మణ సేవా సంఘం భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేయడంపై ఆ సామాజిక వర్గం నాయకులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

• విద్యుత్ మోటార్ల కాపర్ వైరు చోరీ

ఓదెల: మండలంలోని గూడెంలో కామని శ్రీనివాస్, మీరముష్టి చంద్రమోహన్, నరిగె గట్టయ్యలకు చెందిన విద్యుత్ మోటార్ల కాపర్‌వైరును గుర్తుతెలియని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడ్డారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు.

• ప్రధాన న్యాయమూర్తిపై దాడి.. ప్రజాస్వామ్యానికి ప్రమాదం

ఓదెల: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి ప్రజాస్వామ్యానికి ప్రమాదమని మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపయ్య అన్నారు. ఓదెలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలన్నారు. సింగిల్‌విండో వైస్‌చైర్మన్ తాళ్లపల్లి సదయ్య, నాయకులు తాళ్లపల్లి స్వామి, శ్రీనివాస్, రమేశ్, సదయ్య పాల్గొన్నారు.

• మున్నూరుకాపుల ఐక్యత చాటాలి

కమాన్‌పూర్: మున్నూరుకాపుల ఐక్యతను చాటి చెప్పాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమిరిశెట్టి రామస్వామి అన్నారు. మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌లో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. జడల సురేందర్, టిక్కం కుమార్, కట్కం రవీందర్, నారాయణ, గుమ్మడి వెంకన్న, శ్రీనివాస్, బోనాల సత్యం, దండె కనుకరత్నం, ఆకుల సత్యం, చిందం తిరుపతి, కొమురయ్య పాల్గొన్నారు.

రామగిరిలో సభ్యత్వ నమోదు

రామగిరి: మండల కేంద్రంలోని సాయిరాం గార్డెన్‌లో శుక్రవారం మున్నూరుకాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. తొలి సభ్యత్వాన్ని కుడిది చలంకు సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమిరిశెట్టి రామస్వామి, జిల్లా నాయకులు జడల సురేందర్ అందజేశారు. సభ్యులు పుల్లెల కిరణ్, తోట చంద్రయ్య, మైదం కుమార్, చిందం రమేశ్, రొడ్డ శ్రీనివాస్, రౌతు శివ, తోట శంకర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల గట్టయ్య, కొప్పుల సునీల్, కొమ్ము నాగయ్య పాల్గొన్నారు.

• నాణ్యత పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

కోల్‌సిటీ: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కాపూర్ సూర్య శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో కొందరు కాంట్రాక్టర్లు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్‌తోపాటు నగరపాలక సంస్థ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

• అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్

జూలపల్లి: మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు, పిల్లల తల్లులకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు.

ప్లాస్టిక్ వాడకం అనర్థాలపై అవగాహన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అంజన్‌కుమార్

గోదావరిఖనిటౌన్: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో శుక్రవారం జాతీయ హరిత దళం తెలంగాణశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా సమన్వయకర్త జి.అంజన్‌కుమార్ మాట్లాడారు. ప్రతీఒక్కరు ప్లాస్టిక్ వస్తువులైన క్యారీ బ్యాగ్స్, ప్లేట్స్, గ్లాసులు వంటివి వాడకుండా వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులు, స్టీల్ బాక్సులు, గాజు, పింగాణి వస్తువులు వాడాలని సూచించారు. అనంతరం ఎకో బజార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇ.మనోహర్, అధ్యాపకులు రవి, సుధ, అంబిక, రఘుపతి, అనిల్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై.ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



రామగుండం: పట్టణంలోని పోచమ్మ వీధి సమీపంలోని నివాస గృహాల మీదుగా హౌసింగ్‌బోర్డు సబ్‌స్టేషన్ నుంచి మల్యాలపల్లి సబ్‌స్టేషన్‌కు కనెక్ట్ అయి ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగలున్నాయి. ఫలితంగా సదరు గృహాలు కేవలం రేకుల షెడ్డుతోనే నిర్మించుకున్నారు. కాగా హైటెన్షన్ విద్యుత్ తీగలతో ఇళ్లలోని గృహోపకరణాలు, ఇతరత్రా వస్తువులు వైబ్రేషన్‌కు గురవుతున్నాయి. అదేవిధంగా హైటెన్షన్ తీగల కింద నివాసముండే ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై సంబంధితశాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ తీగలను మళ్లించాలని కాలనీవాసులు విన్నవిస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

కన్నాల రైల్వేగేట్ మూసివేతతో తిప్పలు

- ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకులు



ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాలకుర్తి: మండల పరిధిలో కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బోడగుట్టపల్లి గ్రామ శివారులో గల రైల్వేగేట్‌ను మూసివేశారు. రైల్వేట్రాక్‌కు మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో మూడు రోజులుగా రైల్వేగేట్ మూసి ఉంచారు. మండల పరిధిలోని కన్నాల, రాణాపూర్, బామ్లానాయక్‌తండా, ఎల్కలపల్లి గ్రామాలతో పాటు కమాన్‌పూర్, రామగిరి మండల పరిధిలోని గ్రామాలు, గోదావరిఖని, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, యైటింక్లయిన్ కాలనీ తదితర పట్టణ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో దాదాపు 20గ్రామాల ప్రజలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వారంపాటు రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్పందించిన కాంగ్రెస్ నాయకులు..

రైల్వేగేట్ మూసివేతతో స్థానికంగా ప్రజల ఇబ్బందులను గమనించిన గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొగరి తిరుపతి, అరుకాల సతీశ్ స్పందించారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయించారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామశివారులో గల పెద్దమ్మ ఆలయం పక్కన గల రైల్వేగేట్ నుంచి ఎస్సారెస్పీ కాలువ మీదుగా కన్నాల వరకు బ్లేడ్ ట్రాక్టర్ సాయంతో ప్రత్యామ్నాయ రహదారికి చదును చేయించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి గేట్ ఓపెన్ చేసే వరకు ఈదారిని వినియోగించుకోవాలని వారు కోరారు.

కోలిండియా స్థాయిలో రాణించాలి



మాట్లాడుతున్న ఎస్‌వోటూ జీఎం రాంమోహన్

రామగిరి: సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయిలో పోటీల్లో రాణించాలని రామగుండం–3 ఏరియా ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్ ఆకాంక్షించారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సెంటినరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో రీజినల్ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ఏటా వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తోందన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

రామగుండం: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని రైల్వే పెన్షనర్స్ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆలిండియా రిటైర్డ్ రైల్వేమేన్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌ఆర్‌ఎఫ్) జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయానికి చేరుకున్నారు. ఫెడరేషన్ ప్రతినిధులు యుగేందర్, శివకుమార్, సుధాకర్‌రావు, స్వామి, బాబురావు, పీవీ లూ, పూర్ణారావు మాట్లాడారు. పెన్షన్ బిల్ చెల్లుబాటును రద్దు చేయాలని, 8వ వేతన సంఘం ఏర్పాటు చేయాలని, పెన్షన్ ఒప్పంద కాలాన్ని 15ఏళ్ల నుంచి 12ఏళ్లకు తగ్గించాలని, పెండింగ్‌లో ఉన్న 18 మాసాల డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవకు వినతిపత్రం అందజేశారు.

సమాచార హక్కు చట్టం వార్షికోత్సవం

గోదావరిఖనిటౌన్: సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మార్కండేయకాలనీలోని ట్రినిటి డిగ్రీ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఆర్టీఐ రాష్ట్ర ఆర్గనైజేషన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ చట్టం ప్రజల చేతుల్లో వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రజలు దీని ద్వారా ప్రభుత్వ విభాగాల కార్యకలాపాలపై స్పష్టమైన సమాచారం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. యువత ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రామగుండం నియోజకవర్గ కన్వీనర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కోకన్వీనర్ సోమలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ కె.యుగంధర్, రామగుండం కోకన్వీనర్‌లు పిట్టల రాజ్‌కుమార్, తాజుద్దీన్‌బాబా, సభ్యులు సురేశ్, చిరంజీవి, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు రమేశ్, రాకేశ్, స్వప్న, భరత్, సంతోష్, కుమార్, అనూష, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కార్మికసంఘ్ కార్యవర్గం నియామకం

జ్యోతినగర్: భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. శుక్రవారం ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్ జ్యోతి ఫంక్షన్ హాలులో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు గుర్తింపు సంఘంగా ఇటీవల బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ్ విజయం సాధించిన క్రమంలో కొత్త కమిటీని నియమించినట్లు తెలిపారు.

నూతన కమిటీ..

అధ్యక్షుడిగా కె.భాస్కర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేశ్, జనరల్ సెక్రటరీగా ఎన్.సాగర్‌రాజు, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రంజిత్‌కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీగా సీహెచ్ సత్యనారాయణరెడ్డితో పాటు పలువురిని కార్యవర్గంలో నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసినట్లు జనరల్ సెక్రటరీ సాగర్‌రాజు తెలిపారు. కొత్త కమిటీ నియామక పత్రాన్ని ఎన్టీపీసీ రామగుండం యాజమాన్యానికి అందించనున్నట్లు తెలిపారు.